క్లుప్తంగా

భక్తిప్రపత్తులతో ధ్వజారోహణం



ఆగస్త్యేశ్వరాలయంలో నిర్వహిస్తున్న ధ్వజారోహణం

తొట్టంబేడు (శ్రీకాళహస్తి రూరల్): మండలంలో పెద్ద కన్నలిలోని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థాన అనుబంధ శ్రీ దుర్గాంబిక సమేత ఆగస్త్యేశ్వరాలయంలో శుక్రవారం ధ్వజారోహణం భక్తిప్రపత్తులతో నిర్వహించారు. అలాగే శివరాత్రిని పురస్కరించుకుని లింగోద్భవ దర్శనం ఉంటుందని చైర్మన్ అంజూరు, ఈఓ సాగర్ బాబు తెలిపారు. 19న స్వామి అమ్మవార్లకు అభిషేకం, 20న స్వామి కళ్యాణోత్సవం, రాత్రి గ్రామోత్సవం, 21న మంగళవారం ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమవుతాయి.

మొక్కల నాటితే పర్యావరణ పరిరక్షణ



విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

బుచ్చినాయుడుకండ్రిగ: మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే పర్యావరణ పరిరక్షణకు దోహదం చేసినట్లేనని ప్రజా ప్రగతి ట్రస్టు మండల కో–ఆర్డినేటర్ సుబ్రమణ్యం అన్నారు. శుక్రవారం మండలంలోని కుక్కంబాకం గ్రామ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రజా ప్రగతి ట్రస్టు ఆధ్వర్యంలో మొక్కలను నాటడంతో పాటు విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోదండరావ్, ఉపాధ్యాయులు రమేష్, ట్రస్టు సభ్యులు రాజారావు, ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ సీజ్



తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారులు

కేవీబీపురం: అక్రమంగా నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్‌ను తిరుపతి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫుడ్ సేఫ్టీ అధికారులు సీజ్ చేశారు. తిరుపతి విజిలెన్స్ స్పెషల్ ఆఫీసర్ ఈశ్వర్‌రెడ్డి కథనం...కేవీబీపురానికి చెందిన రాజశేఖర్ ఎలాంటి వ్యక్తి అనుమతులు లేకుండా వాటర్ ప్లాంట్ నిర్వహించడంతో పాటు ప్లాస్టిక్ బాటిళ్లు తయారు చేస్తున్నట్లు సమాచారం అందడంతో శుక్రవారం దాడులు విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. ప్లాంట్ నిర్వహణకు ఎలాంటి అనుమతులు లేవని తెలుసుకుని మెషినరీతో పాటు ప్లాంట్‌ను సీజ్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చే స్తున్నారు. దాడుల్లో సీఐ వెంకటరవి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ నర్మద, ఏఈ రామ్మోహన్, ఎస్‌ఐ రామకృష్ణ, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

మూర్తిపాలెం చెరువుకి బొగడ

శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని బీవీ పురం పంచాయతీలోని మూర్తిపాళెం చెరువుకు శుక్రవారం బొగడ పడింది. స్థానికుల కథనం.. రబీ సీజన్‌లో కురిసిన వర్షాలకు చెరువు పూర్తిగా నిండింది. ఈ చెరువు కింద సుమారు 1,200 ఎకరాల ఆయకట్టు ఉంది. ఇప్పటికే రబీ కింద సాగుచేసిన వరి పంటలు నూర్పిడి చేశారు. అయితే చెరువు నిండా నీళ్లు ఉండడంతో ఖరీఫ్ సాగు కింద వేరుశనగ సాగుకు రైతులు సిద్ధమవుతున్న తరణంలో చెరువుకి బొగడ పడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. బొగడ మూలాన నీళ్లు వృధా అవుతున్నాయి. ఇరిగేషన్ శాఖ అధికారులు దీనిని పూడ్చాలని కోరుతున్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

పిచ్చాటూరు: నారాయణవనం మండలం శ్రీ కైలాసనాథ కోనలో మహాశివరాత్రి అభిషేక పూజల్లో శనివారం ఉదయం 10.30 గంటలకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు నాగలాపురం మండలం సురుటుపల్లె శ్రీ పళ్లికొండేశ్వర స్వామి ఆలయంలో జరిగే శని మహాప్రదోష పూజలకు హాజరుకానున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. పరమ పవిత్రమైన రోజున ముక్కంటి కరుణా కటాక్షాలు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. సీఎం జగనన్న పాలనను భోళాశంకరుడైన పరమేశ్వరుడు చల్లగ దీవించాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

ఆధ్యాత్మికత కూడళ్లు





శ్రీకాళహస్తి పట్టణ శివారులోని కొత్త కూడళ్లను శుక్రవారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. భక్తకన్నప్ప విగ్రహం, నంది విగ్రహాన్ని ఆయన ప్రారంభించారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఆ కూడలి ప్రాంతాలను తీర్చిదిద్దారు. ఆ మార్గాల్లో ప్రయాణించే భక్తులకు భక్తి భావాలు పెంపొందించడమే లక్ష్యంగా ఈ విగ్రహాలను ఏర్పాటు చేసినట్టు ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. - శ్రీకాళహస్తి

బ్రహ్మోత్సవాల్లో పాల్గొనటం పూర్వజన్మ సుకృతం

- ప్రఖ్యాత డ్రమ్స్ వాయిద్యకారుడు ఆనందన్ శివమణి





ధూర్జటి కళాప్రాంగణంలో డ్రమ్స్ శివమణి ప్రదర్శన, భక్తులతో నిండిపోయిన సభా ప్రాంగణం

శ్రీకాళహస్తి రూరల్: శ్రీకాళహస్తి శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనటం తనకు పూర్వజన్మ సుకృతమని ప్రముఖ డ్రమ్స్ వాయిద్య విద్వాంసుడు ఆనందన్ శివమణి అన్నారు. శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం రాత్రి ధూర్జటి కళా ప్రాంగణంలో తన శిష్య బృందంతో రెండు గంటల పాటు డ్రమ్స్ విన్యాసాలతో హోరెత్తించారు. భక్తులను తన్మయత్వంలో ముంచెత్తారు. భక్తులు రోడ్డుపై నిలబడి సైతం వీక్షించారు.

శ్రీకాళహస్తికి చెందిన లేఖ్య చందన, కొండా శ్రావణి, తిరుపతికి చెందిన మురళీకృష్ణ బృందం నృత్య ప్రదర్శన, పిళ్లారి బత్తినయ్య భక్తి రంజని కార్యక్రమం, రత్నకుమార్ శివతాండవం ఆహూతులను ఆకట్టుకున్నాయి. ప్రముఖ సంగీత విశయ తాండవమణి పద్మశ్రీ శివమణి వాయిద్యాల సమ్మేళన కార్యక్రమం అలరింపచేసింది. వెంకటగిరికి చెందిన శ్రీ పోతులూరు వీర బ్రహ్మేంద్ర కళాసమితి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి పౌరాణిక నాటకం ప్రదర్శించింది.

గజ, సింహ వాహనాలపై కటాక్షం







గజవాహనంపై ఊరేగుతున్న పరశురామేశ్వరస్వామి ఉత్సవ మూర్తి , సింహ వాహనంపై పరశురామేశ్వర స్వామి ఉత్సవమూర్తి, పాపానాయుడుపేటలో ఊరేగుతున్న భ్రమరాంబికా సమేత మల్లిఖార్జునస్వామి ఉత్సవమూర్తి

ఏర్పేడు: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో శుక్రవారం మండలంలోని గుడిమల్లం ఆనందవల్లీ సమేత పరశురామేశ్వరస్వామి గజ, సింహ వాహనాలపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఉదయాన్నే స్వామి అమ్మవార్ల విగ్రహాలకు వివిధ రకాల అభిషేకాలతో విశేషాలంకరణ చేసి పూజలు చేశారు. భక్తులకు పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే మండలంలోని పాపానాయుడుపేట భ్రమరాంబికా సమేత మల్లిఖార్జునస్వామి ఆలయంలో కుంభాభిషేక పూజల్లో భాగంగా స్వామిఅమ్మవార్ల ఊరేగింపు వేడుకగా నిర్వహించారు. ఈ వేర్వేరు కార్యక్రమాల్లో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ గున్నేరి కిషోర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ నరసింహ యాదవ్, ఈఓ రామచంద్రారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకుడు దినేష్ యాదవ్, తిరుపతి సుజుకీ షోరూం యజమాని రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

వరదయ్యపాళెం: మండలంలో సంతవేలూరులోని శ్రీ కామాక్షిదేవి సమేత వాలీశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత గణపతిపూజ, పుణ్యావచనం, గణపతిహోమం, లఘు పూర్ణాహుతి పూజలు జరిగాయి. సాయంత్రం 6గంటల నుంచి అంకురార్పణ, ధ్వజారోహణం, నవకలశస్థాపన, రుద్రహోమం, హారతితో పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మాయాని శేఖర్‌రెడ్డి, చెంచులక్ష్మి దంపతులు పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు దుర్గ నాగేంద్రబాబు స్వామి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

రేణిగుంట: గాజులమండ్యంలోని కామాక్షి సమేత మూలస్థానేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం శివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులకు అభిషేక పూజలు చేశారు. సాయంత్రం కలశ స్థాపన, రుద్రహో మ పూజలను చేశారు. శనివారం మహా శివరాత్రి పురస్కరించుకుని భక్తులకు ప్రత్యేక క్యూలను ఏర్పాటు చేశారు. స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం నిర్వహిస్తారు.

గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ



గుడి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం, ప్రజా ప్రతినిధులు

కేవీబీపురం: మండలంలోని కళత్తూరులో టీటీడీకి అనుబంధంగా రూ.10 లక్షలతో నిర్మిస్తున్న శ్రీరాముల ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఆయన తనయుడు కోనేటి సుమన్ శుక్రవారం శంకుస్థాపన, భూమి పూజ చేశారు. టీటీడీ అర్చకులు శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కళత్తూరు సచివాలయాన్ని ఎమ్మెల్యే తనిఖీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గవర్లకృష్ణయ్య, వైస్ ఎంపీపీ సరస్వతి, పార్టీ నేతలు నందకువ ూర్, లాల్ బాబుయాదవ్, పట్టాభిరెడ్డి, దశరధరామిరెడ్డి, లోకనాధరెడ్డి, రమేష్, చెల్లముత్తు, మూర్తి సుబ్బయ్య, విజయ్, ఇబ్రాయిల్, అరుణ్ పాల్గొన్నారు.

పరామర్శ

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కాటూరులో రాష్ట్ర మాజీ బీసీ సంక్షేమ సంఘ కార్యదర్శి బట్టా రమేష్‌యాదవ్ తండ్రి రమణయ్య మృతి చెందడంతో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వారి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్‌కుమార్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వరదయ్యపాళెంలో..

వరదయ్యపాళెం: రెండు రోజుల క్రితం మృతి చెందిన మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు రావూరి సరస్వతమ్మ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శుక్రవారం పరామర్శించారు. మృతురాలి కుమారుడు, వైఎస్సార్‌సీపీకి చెందిన కరుణాకర్ నాయుడుతో మాట్లాడారు. అలాగే అనారోగ్యానికి గురైన సీఎల్‌ఎన్ పల్లి సర్పంచ్ దుద్దు వేణు, పార్టీ నాయకులు రమణయ్య, చంద్రను పరామర్శించారు. పలువురు నాయకులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

టీడీపీలో లోకేష్ ఒక బఫూన్

- నారా లోకేష్ అనుచిత వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణయ్య తదితరులు


కేవీబీపురం: తెలుగుదేశం పార్టీలో నారా లోకేష్ ఒక బఫూన్ పాత్ర పోషిస్తున్నాడని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ గవర్లకృష్ణయ్య అపహాస్యం చేశారు. గురువారం కేవీబీపురం మండలంలో యువగళం పాదయాత్రలో వైఎస్సార్‌సీపీ మంత్రులు, ఎమ్మెల్యేలపై లోకేష్ అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని ఆయన ఖండించారు. శుక్రవారం ఎంపీపీ కార్యాలయం వద్ద ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్ర రాజకీయాల్లో మంత్రి పెద్దిరెడ్డిరామ చంద్రారెడ్డి, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం నిబద్ధత కలిగిన వారని, వారిపై లోకేష్ నోరు పారేసుకుంటే తీవ్ర పరిణామాలు చవిచూడక తప్పదని హెచ్చరించారు. నారా లోకేష్‌పై కేవీబీపురం పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరుతూ పార్టీ శ్రేణులు ఫిర్యాదు చేశాయి. కార్యక్రమంలో ఎంపీపీ మునిలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు మునెమ్మ, వైస్ ఎంపీపీలతో పాటు ముఖ్యనేతలు నందకుమార్, లాల్‌బాబుయాదవ్, సుబ్బన్న, శాస్త్రిరాజు, పట్టాభిరెడ్డి ,దశరథరామిరెడ్డి, బొర్రా మాధవి, గిరి, దయాకర్ నాయుడు, రమేష్, రామ్మోహన్ వర్మ, బాలా తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ నోరు అదుపులో పెట్టుకో

రేణిగుంట: యువగళం పేరుతో నారా లోకేష్ శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఆయన కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డిపై చౌకబారు ఆరోపణలు చేశారని, నోరు అదుపులో పెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కొంటారని వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి జువ్వల దయాకర్‌రెడ్డి హెచ్చరించారు. శ్రీకాళహస్తిని 30ఏళ్లు పాలించిన బొజ్జల కుటుంబం ఏనాడూ అభివృద్ధిని పట్టించుకోకుండా హైదరాబాద్‌లో తిష్టవేసి, వ్యాపారాలు చేస్తూ, కోట్లాది ఆస్తులు కూడబెట్టారని అన్నారు. బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి నిత్యం ప్రజల్లోనే ఉంటూ పలు సేవా కార్యక్రమాలను చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుంటే నారా లోకేష్ ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి ఎమ్మెల్యేను 'బడా చోర్' అంటూ అభ్యంతరకరంగా మాట్లాడటం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు.

సంతాన కాలభైరవ క్షేత్రం రామగిరి

- శివరాత్రికి ముస్తాబైన వాలీశ్వరాలయం



రామగిరిలో ముస్తాబవుతున్న వాలీశ్వరాలయం

పిచ్చాటూరు: రామగిరి శివాలయం సంతాన కాలభైరవ క్షేత్రంగా భాసిల్లుతోంది. శనివారం శివరాత్రి మహోత్సవాలకు సుందరంగా తీర్చిదిద్దారు. పుష్కరిణిలోని పాత నీటిని తొలగించి కొత్త నీటిని మార్చారు. శనివారం మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నదానం, రాత్రి భక్తుల కాలక్షేపానికి భక్త మార్కండేయ నాటక ప్రదర్శ ఉంటుందని ఆలయ అర్చకులు శంకర్ రాజ్ గురుక్కళ్ తెలిపారు. శివరాత్రి ఏర్పాట్లను ఆలయ చైర్మన్ సురేష్, ఈఓ లత పర్యవేక్షించారు.

ఆలయ విశిష్టత

రామగిరి శ్రీ వాలీశ్వర స్వామి ఆలయం ఆవరణలోని కోనేరులో నంది నోటి నుంచి ఏడాది పొడవునా జలధార రావడం ఇక్కడి ప్రత్యేకత. భక్తులు దీనిని నంది తీర్థంగా సేవిస్తుంటారు. అని ఆలయాల్లో శివలింగం ఎదుట నందీశ్వరుడు కొలువుదీరి ఉండటం పరిపాటి. కానీ ఇక్కడ మాత్రం ఆంజనేయ స్వామి శివలింగం ఎదుట ఉండటం విశేషం! అందుకే ఇక్కడ ప్రదోష పూజలకు బదులుగా ప్రతి 15 రోజులకు అష్టమి పూజలు ఘనంగా నిర్వహిస్తారు. గర్భగుడి చుట్టూ గణపతి, షన్ముఖస్వామి, దాంపత్య దక్షిణామూర్తి, దుర్గాదేవి, మునీశ్వరులు కొలువుదీరి ఉన్నారు. రామగిరి కొండపైన శ్రీ వళ్లీ దేవసేన సమేత శ్రీ ముత్తుకుమార స్వామి కొలువుదీరి ఉన్నారు.

సురుటుపల్లె పిలుస్తోంది.. రా

- శయన రూపంలో దర్శనమిచ్చే ఏకైక శివాలయం
- ప్రదోష క్షేత్రంగా ప్రసిద్ధి
- నేడు శని మహాప్రదోషం, మహాశివరాత్రి



దేవరి సర్వమంగళాదేవి ఒడిపై శయనిస్తున్న సర్వేశ్వరుడు

పిచ్చాటూరు: తిరుపతి జిల్లా నాగలాపురం మండలం సురుటపల్లెలోని శ్రీ మంగళాదేవి సమేత పళ్లికొండేశ్వర ఆలయం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సిద్ధమైంది. ఆంధ్ర, తమిళనాడు సరిహద్దులో అరుణానది ఒడ్డున ఈ ఆలయం ఉంది. దేవరి సర్వమంగళాదేవి ఒడిపై శయనిస్తున్న సర్వేశ్వరుని దివ్యమంగళ రూపం భక్తులను దివ్యానుభూతికి గురిచేస్తుంది. ఆ సేతు హిమాచలంలోనే ఏకైక శివ శయన క్షేత్రంగా పళ్లికొండేశ్వర ఆలయమని జగద్గురు ఆదిశంకరాచార్యులు, కంచి కామకోటి పీఠాధిపతి జయేంద్ర చంద్రశేఖర సరస్వతి స్వామి అభివర్ణించారు. వాల్మీకి మహర్షి ఆశ్రమం ఏర్పాటు చేసుకుని కొంతకాలం ఇక్కడ తపస్సు చేశారు. శయన శివునితోపాటు వాల్మీకేశ్వరుడు, మరగదాంబిగ, శ్రీ రామునిచేత ప్రతిష్టింపబడిన రామలింగేశ్వరునికి ఇక్కడ ప్రత్యేక ఆలయాలు ఉన్నాయి. దాంపత్య దక్షిణామూర్తి ఉపాలయం ఉంది. ఈ క్షేత్రాన్ని 1344–1347 మధ్య కాలంలో విజయనగరాధీశుడైన హరిహరబుక్క రాయులు నిర్మించినట్లు చారిత్రక ఆధారం. 1833లో శ్రీ కాళహస్తి సంస్థానాధీశులైన రాజావారు జీర్ణోద్ధరణ చేసినట్లు శిలాశాసనాల్లో లిఖించి ఉన్నారు. ఆలయ విశిష్టతను గుర్తించిన కంచి కామకోటి పీఠాధిపతి శ్రీజయేంద్ర చంద్రశేఖర్ సరస్వతిస్వామి 1979లో మహా కుంభాభిషేకం నిర్వహించారు.

స్థల పురాణం

అమృతం కోసం దేవతలు, రాక్షసులు పాలసముద్రాన్ని చిలికిన సమయంలో బయటపడిన కాలకూట విషాన్ని లోక రక్షణ కోసం ఈశ్వరుడు అమాంతం మింగేస్తాడు. ఆ హాలాహలం శివుని కడుపులోకి పోనివ్వకుండా పార్వతీదేవి కంఠాన్ని అణచివేస్తుంది. ఈ కాల కూట విషం మహా శక్తిమంతుడైన ఆ పరమేశ్వరుడిని సైతం మత్తెక్కిస్తుంది. ఇలా విష ప్రభావానికి లోనైన పరమశివుడు తన దేవరి సర్వమంగళాదేవి ఒడిలో శయనించిన దృశ్యాన్ని సురుటుపల్లె క్షేత్రంలో దర్శించవచ్చు. శివశయన క్షేత్రంగా స్కంధ పురాణంలో కూడా సురుటుపల్లె ప్రస్తావన ఉంది.

నందీశ్వరునికి ప్రదోష పూజలు

ఈ ఆలయం ప్రదోష క్షేత్రంగా వెలుగొందుతోంది. పక్షం రోజులకోసారి వచ్చే త్రయోదశి నాడు ఇక్కడ జరిగే నందీశ్వరుని ప్రదోష పూజలకు అశేష సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఈ ఏడాది శివరాత్రి, శనిత్రయోదశి ఒకేరోజు రావడం విశేషం!

పట్టువస్త్రాల సమర్పణ



పట్టువస్త్రాలు సమర్పిస్తున్న చెన్నై భక్తుడు ధరం కుమార్

పిచ్చాటూరు: నాగలాపురం మండలంలోని శ్రీపళ్లికొండేశ్వర స్వామికి చెన్నైకి చెందిన ధరం కుమార్ రూ.40 వేల విలువ చేసే పట్టు వస్త్రాలను శుక్రవారం సాయంత్రం సమర్పించారు. వీటిని ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డికి అందజేశారు.

బాల్య వివాహాలను నిరోధిద్దాం



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సీఐ తదితరులు

శ్రీకాళహస్తి రూరల్: బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, అంతేకాకుండా బాలల పురోభివృద్ధికి అవరోధమని శ్రీకాళహస్తి రూరల్ సీఐ అజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని తొండమాన్ పురం జెడ్పీ హైస్కూలులో శుక్రవారం స్థానిక సర్పంచ్ బర్రి హేమభూషణ్‌రెడ్డి అధ్యక్షతన ప్రజా ప్రగతి ట్రస్ట్, మై చాయిస్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ, శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం సందర్భంగా బాల్యవివాహాలు చేయడానికి అవకాశం ఉన్న నేపథ్యంలో మండల వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. బాల్య వివాహాల నిరోధానికి ప్రతి ఒక్కరూ మారుమూల గ్రామాల్లో చైతన్యం తేవాలన్నారు. మేనరికపు బంధాలతో, సంప్రదాయల పేరుతో బాల్య వివాహాలు బాల్యాన్ని బలిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి పూర్తిగా చెక్ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలనకు సంబంధించి అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజా ప్రగతి ట్రస్ట్ డివిజన్ కో–ఆర్డినేటర్ చంద్రశేఖర్, దేవేంద్రకుమార్, బత్తెమ్మ, మునిభారతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవం



మాట్లాడుతున్న గల్లా రామచంద్రనాయుడు

రేణిగుంట: మండలంలోని కరకంబాడి అమరరాజ విద్యాలయం 27వ వార్షికోత్సవం శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. అమరరాజ సంస్థల వ్యవస్థాపకులు గల్లా రామచంద్రనాయుడు మాట్లాడుతూ, తమ ఉద్యోగుల పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించడంతోపాటు అన్ని సదుపాయాలను కల్పించామన్నారు. పిల్లలు ఉన్నత విలువలు కలిగి, కష్టపడి చదివి, ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. అనంతరం పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి, ఎస్వీయూ విశ్రాంత డీన్ కిరణ్‌క్రాంత్ చౌదరి, అమర హాస్పిటల్ ఎండీ డాక్టర్ గొరినేని రమాదేవి, రాజన్న ట్రస్ట్ హెడ్ సతీష్, ప్రధానోపాధ్యాయురాలు గ్లోరీ దేవి ప్రియత తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్‌నోటీసు

మా కక్షిదారులు 1) బిడ్ల సుబ్రమణ్యం, తండ్రి బిడ్ల పాలముని,డోర్ నెం. 4-35/1, రెడ్డిగుంట, తిరుపతి టౌన్ & మండలం, తిరుపతి జిల్లా మరియు 2) కె.తులసీరామ్, తండ్రి కె. చంగల్రాయులు, డోర్ నెం. 15-127, రెడ్డివీధి, పాతపేట చంద్రగిరి గ్రామం & మండలం, తిరుపతి జిల్లా గార్ల సూచనల మేరకు యావన్మందికి తెలియజేయడం ఏమనగా, పై మా కక్షిదారులు, 1. గాలి మాధవ నాయుడు, తండ్రి లేట్ వెంకట్రామానాయుడు, వాంపల్లి గ్రామం & పోస్ట్, శ్రీకాళహస్తి మండలం, 2. పండ్ల రవిరాజు, తండ్రి పండ్ల లోకనాథం, నెం.2డి, రమణీయం టవర్స్, గ్రీన్‌హౌస్ రోడ్, ఆర్.ఎ.పురం, చెన్నై మరియు 3. గాలి మధుసూధన్ రావు, తండ్రి లేట్ గాలి వెంట్రామానాయుడు అను వార్లనుండి 26-02-2018వ సం॥న క్రింద కనబరచిన షెడ్యూలు ఆస్తిపై విక్రయ అగ్రిమెంటు పొందియున్నారు. తిరుపతి తిరుపతి 10వ అదనపు జిల్లా జడ్జిగారి కోర్టునందు దావా O.S. No. 51/2022 దాఖలుచేసి సదరు దావా ఆస్తిని ఎవ్వరికీ పరాధీనం చేయరాదని I.A.No. 130/22 అని ఇంజక్షన్ పిటీషన్ దాఖలు పరచి పెండింగ్‌లో వున్నది. ఇప్పుడు సదరు గాలి మాధవనాయుడు వగైరాలు పై విషయమును దాచిపెట్టి, ఆస్తిని విభజించి ఎవ్వరికి వారు అమ్మటకు అగ్రిమెంట్లు సృష్టించుటకు ప్రయత్నించుచున్నారు. ఆ విధంగా ఎవ్వరికైననూ సదరు ఆస్తిపై లావాదేవీలు జరిపిన ఎడల అవి చట్టరీత్యా చెల్లనేరవని అటువంటి వారిపై అనగా అమ్మినవారిపై మరియు కొనుగోలుచేసిన వారిపై మా కక్షిదారులు సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకుంటారని పత్రికాముఖంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు :- చిత్తూరు డి., శ్రీ బాలాజీ రి.డి., తిరుపతి సబ్ డి., తిరుపతి, శ్రీకాళహస్తి సబ్‌డిస్ట్రిక్ట్, శ్రీకాళహస్తి మండలము, వాంపల్లి సర్వేగ్రూపులో చేరిన వాంపల్లి గ్రామ లెక్కదాఖలా సర్వే నెం. 23/1బిరు నంజ పూరా ఎ.7.80 సెంట్లు మార్పు 3.159 హెక్టార్లు, సర్వేనెం. 23/2రు నంజ పూరా ఎ.1.60సెంట్లు మార్పు 0.648 హెక్టార్లు, వెరశి ఎ.9.40 సెంట్లు గల భూమిలో విక్రయ ప్లాట్ నెంబర్లు 1 నుండి16 వరకు, 19, 21 నుండి 33వరకు, 37నుండి 53 వరకు 55 నుండి 66 వరకు, 68 నుండి 82 వరకు, 85 నుండి 88 వరకు, 91,92, 94 నుండి 99 వరకు, 103 నుండి 110 వరకు, 115 నుండి 126 వరకు, 128, 131 నుండి 152 వరకు గల ప్లాట్స్ మాత్రం. వీటికి గల హద్దులు **తూర్పు** : చక్రపాణి, నాంచారయ్య వగైరాల భూములు, **పడమర**: బలసా చక్రపాణి గారి భూమి, **ఉత్తరం** : పోలి గ్రామమునకు పోవు రోడ్డు, **దక్షిణం** : రామయ్య, ఈశ్వర్ నాయుడు, వెంకటసుబ్బా నాయుడు వార్ల భూమి ఈ మధ్య ఎ.9.40 సెంట్ల గల భూమి పూరా.

ఎ.ప్రతాప్,B.A.,B.L., కె. రాజేష్,B.A.,B.L., న్యాయవాదులు, తిరుపతి. సెల్:9440230481, 8142150505

పళ్లికొండేశ్వరుని సేవలో జస్టిస్ రామస్వామి



జస్టిస్ రామస్వామి దంపతులకు ఆలయ మర్యాదలు చేస్తున్న చైర్మన్ బాలాజీ రెడ్డి

పిచ్చాటూరు: నాగలాపురం మండలం సురుటుపల్లెలోని శ్రీ పళ్లికొండేశ్వరుని ఢిల్లీ లోక్ అదాలత్ అసోసియేట్ మెంబర్ జస్టిస్ రామస్వామి, ఆయన సతీమణి రాజ్యసభ మాజీ ఎంపీ శశికళ పుష్ప దర్శించుకున్నారు. శుక్రవారం సాయంత్రం ఆలయానికి వచ్చిన రామస్వామి దంపతులకు ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, అర్చకులు స్వాగతం కలికి స్వామి, అమ్మవార్ల దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ మర్యాదలు చేసి అర్చకులు ఆశీర్వచనాలు పలికారు.

బ్రహ్మోత్సవాలకు రూ.లక్ష విరాళం



విరాళం అందజేస్తున్న బరోడా బ్యాంక్ అధికారులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బరోడా బ్యాంకు అధికారులు శుక్రవారం రూ.లక్ష విరాళాన్ని పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులుకు అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ యాసిన్, ఆలయ ఈఓ సాగర్‌బాబు, ఆలయ అధికారులు పాల్గొన్నారు. అలాగే కోకకోలా సంస్థ ప్రతినిధులు 10వేల వాటర్ కేసులను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రామచంద్రమోహన్, వాసు, శ్యాంబాబు, జయరాంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శివపార్వతుల వైభవోత్సవం చూతము రారండి

వరదయ్యపాళెం: మండలంలోని పలు శివాలయాలు మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్నాయి. 18న శనివారం మహాశివరాత్రి నిర్వహణకు అన్ని హంగులతో ఏర్పాట్లు చేశారు. పాండూరు సమీపంలోని శ్రీ జ్యోతీశ్వరాలయం, ఉబ్బలమడుగులోని సిద్దులయ్యకోన, అరుదూరులోని శ్రీకాళహస్తీశ్వర సమేత శ్రీ జ్ఞానప్రసూనాంబికా ఆలయం, వరదయ్యపాళెంలోని త్రయంబకేశ్వరాలయం, సంతవేలూరులోని శ్రీ కామాక్షిదేవి సమేత వాలీశ్వరస్వామి ఆలయం, వెంకటరెడ్డికండ్రిగలోని శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం, బత్తలవల్లంలోని సిద్ధేశ్వరాలయాల్లో మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు తెలిపారు.

విద్యుత్ కాంతులతో జ్యోతీశ్వరాలయం: ఎంతో చరిత్ర కలిగిన ఈ పురాతన ఆలయ మహాశివరాత్రి ఉత్సవాలకు వరదయ్యపాళెం, సత్యవేడు, తడ, సూళ్లూరుపేట ప్రాంతాల నుంచే కాక తమిళనాడు ప్రాంతమైన ఊత్తుకోట, మాదరపాకం ప్రాంతాల నుంచి సైతం పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకానున్నారు. శుక్రవారం ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శని, ఆదివారాల్లో నిర్వహించే కార్యక్రమాల గురించి ఆలయ అర్చకులు నిరంజనాచార్యులు తెలియజేశారు.

అరుదూరులో: అరుదూరులోని శ్రీకాళహస్తీశ్వర సమేత శ్రీ జ్ఞానప్రసూనాంబికా దేవి ఆలయంలో శనివారం ఉదయం 8 గంటలకు స్వామివారికి అభిషేకం, రాత్రి 11 గంటలకు రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు చెంచయ్య తెలిపారు

వరదయ్యపాళెంలో: వరదయ్యపాళెంలోని త్రయంబకేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు, ఐదు కాలాల అభిషేకాలు చేయనున్నట్లు ఆలయ అర్చకులు రాజేంద్రప్రసాద్ శర్మ తెలిపారు.

వెంకటరెడ్డికండ్రిగలో: వెంకటరెడ్డికండ్రిగ గ్రామ సమీపంలోని ఉమమహేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేస్తామని ఆలయ అర్చకులు నిరంజనాచార్యులు తెలిపారు. అలాగే సిద్ధులయ్యకోనలోనూ ప్రత్యేక అభిషేక పూజలు చేస్తారు.

సంతవేలూరులో: సంతవేలూరులోని కామాక్షిదేవి సమేత శ్రీ వాలీశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ఉత్సవాలు మొదలయ్యాయి. ఆదివారం పరిసమాప్తమవుతాయని ఆలయ ధర్మకర్త మాయాని శేఖర్‌రెడ్డి, చెంచులక్ష్మి దంపతులు తెలిపారు.

క్లుప్తంగా

భక్తిప్రపత్తులతో ధ్వజారోహణం



ఆగస్త్యేశ్వరాలయంలో నిర్వహిస్తున్న ధ్వజారోహణం

తొట్టంబేడు (శ్రీకాళహస్తి రూరల్): మండలంలో పెద్ద కన్నలిలోని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థాన అనుబంధ శ్రీ దుర్గాంబిక సమేత ఆగస్తీశ్వరాలయంలో శుక్రవారం ధ్వజారోహణం భక్తిప్రపత్తులతో నిర్వహించారు. అలాగే శివ రాత్రిని పురస్కరించుకుని లింగోద్భవ దర్శనం ఉంటుందని చైర్మన్ అంజూరు, ఈఓ సాగర్ బాబు తెలిపారు. 19న స్వామి అమ్మవార్లకు అభిషేకం, 20న స్వామి కళ్యాణోత్సవం, రాత్రి గ్రామోత్సవం, 21న మంగళవారం ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమవుతాయి.

మొక్కల నాటితే పర్యావరణ పరిరక్షణ



విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

బుచ్చినాయుడుకండ్రిగ: మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే పర్యావరణ పరిరక్షణకు దోహదం చేసినట్లేనని ప్రజా ప్రగతి ట్రస్టు మండల కో–ఆర్డినేటర్ సుబ్రమణ్యం అన్నారు. శుక్రవారం మండలంలోని కుక్కంబాకం గ్రామ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రజా ప్రగతి ట్రస్టు ఆధ్వర్యంలో మొక్కలను నాటడంతో పాటు విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోదండరావ్, ఉపాధ్యాయులు రమేష్, ట్రస్టు సభ్యులు రాజారావు, ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ సీజ్



తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారులు

కేవీబీపురం: అక్రమంగా నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్‌ను తిరుపతి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫుడ్ సేఫ్టీ అధికారులు సీజ్ చేశారు. తిరుపతి విజిలెన్స్ స్పెషల్ ఆఫీసర్ ఈశ్వర్‌రెడ్డి కథనం...కేవీబీపురానికి చెందిన రాజశేఖర్ ఎలాంటి వ్యక్తి అనుమతులు లేకుండా వాటర్ ప్లాంట్ నిర్వహించడంతో పాటు ప్లాస్టిక్ బాటిళ్ల తయారు చేస్తున్నట్లు సమాచారం అందడంతో శుక్రవారం దాడులు విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. ప్లాంట్ నిర్వహణకు ఎలాంటి అనుమతులు లేవని తెలుసుకుని మెషినరీతో పాటు ప్లాంట్‌ను సీజ్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చే స్తున్నారు. దాడుల్లో సీఐ వెంకటరవి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ నర్మద, ఏఈ రామ్మోహన్, ఎస్‌ఐ రామకృష్ణ, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

మూర్తిపాలెం చెరువుకి బొగడ

శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని బీవీ పురం పంచాయతీలోని మూర్తిపాళెం చెరువుకు శుక్రవారం బొగడ పడింది. స్థానికుల కథనం.. రబీ సీజన్‌లో కురిసిన వర్షాలకు చెరువు పూర్తిగా నిండింది. ఈ చెరువు కింద సుమారు 1,200 ఎకరాల ఆయకట్టు ఉంది. ఇప్పటికే రబీ కింద సాగుచేసిన వరి పంటలు నూర్పిడి చేశారు. అయితే చెరువు నిండా నీళ్లు ఉండడంతో ఖరీఫ్ సాగు కింద వేరుశనగ సాగుకు రైతులు సిద్ధమవుతున్న తరణంలో చెరువుకి బొగడ పడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. బొగడ మూలాన నీళ్లు వృథా అవుతున్నాయి. ఇరిగేషన్ శాఖ అధికారులు దీనిని పూడ్చాలని కోరుతున్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

పిచ్చాటూరు: నారాయణవనం మండలం శ్రీ కైలాసనాథ కోనలో మహాశివరాత్రి అభిషేక పూజల్లో శనివారం ఉదయం 10.30 గంటలకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు నాగలాపురం మండలం సురుటుపల్లె శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయంలో జరిగే శని మహా ప్రదోష పూజలకు హాజరుకానున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. పరమ పవిత్రమైన రోజున ముక్కంటి కరుణా కటాక్షాలు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. సీఎం జగనన్న పాలనను భోళాశంకరుడైన పరమేశ్వరుడు చల్లగ దీవించాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

● ఆధ్యాత్మికత కూడళ్లు





శ్రీకాళహస్తి పట్టణ శివారులోని కొత్త కూడళ్లను శుక్రవారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. భక్తకన్నప్ప విగ్రహం, నంది విగ్రహాన్ని ఆయన ప్రారంభించారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఆ కూడలి ప్రాంతాలను తీర్చిదిద్దారు. ఆ మార్గాల్లో ప్రయాణించే భక్తులకు భక్తి భావాలు పెంపొందించడమే లక్ష్యంగా ఈ విగ్రహాలను ఏర్పాటు చేసినట్టు ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. - శ్రీకాళహస్తి

బ్రహ్మోత్సవాల్లో పాల్గొనటం పూర్వజన్మ సుకృతం

- ప్రఖ్యాత డ్రమ్స్ వాయిద్యకారుడు ఆనందన్ శివమణి

శ్రీకాళహస్తి రూరల్: శ్రీకాళహస్తి శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనటం తనకు పూర్వజన్మ సుకృతమని ప్రముఖ డ్రమ్స్ వాయిద్య విద్వాంసుడు ఆనందన్ శివమణి అన్నారు. శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం రాత్రి ధూర్జటి కళా ప్రాంగణంలో తన శిష్య బృందంతో రెండు గంటల పాటు డ్రమ్స్ విన్యాసాలతో హోరెత్తించారు. భక్తులను తన్మయత్వంలో ముంచెత్తారు. భక్తులు రోడ్డుపై నిలబడి సైతం వీక్షించారు.





ధూర్జటి కళాప్రాంగణంలో డ్రమ్స్ శివమణి ప్రదర్శన, భక్తులతో నిండిపోయిన సభా ప్రాంగణం

శ్రీకాళహస్తికి చెందిన లేఖ్య చందన, కొండా శ్రావణి, తిరుపతికి చెందిన మురళీకృష్ణ బృందం నృత్య ప్రదర్శన, పిల్లారి బత్తినయ్య భక్తి రంజని కార్యక్రమం, రత్నకుమార్ శివతాండవం ఆహూతులను ఆకట్టుకున్నాయి. ప్రముఖ సంగీత విశయ తాండవమణి పద్మశ్రీ శివమణి వాయిద్యాల సమ్మేళన కార్యక్రమం అలరింపచేసింది. వెంకటగిరికి చెందిన శ్రీ పోతులూరు వీర బ్రహ్మేంద్ర కళాసమితి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి పౌరాణిక నాటకం ప్రదర్శించింది.

గజ, సింహ వాహనాలపై కటాక్షం







గజవాహనంపై ఊరేగుతున్న పరశురామేశ్వరస్వామి ఉత్సవ మూర్తి , సింహ వాహనంపై పరశురామేశ్వర స్వామి ఉత్సవమూర్తి, పాపానాయుడుపేటలో ఊరేగుతున్న భ్రమరాంబికా సమేత మల్లిఖార్జునస్వామి ఉత్సవమూర్తి

ఏర్పేడు: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో శుక్రవారం మండలంలోని గుడిమల్లం ఆనందవల్లీ సమేత పరశురామేశ్వరస్వామి గజ, సింహ వాహనాలపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఉదయాన్నే స్వామి అమ్మవార్ల విగ్రహాలకు వివిధ రకాల అభిషేకాలతో విశేషాలంకరణ చేసి పూజలు చేశారు. భక్తులకు పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే మండలంలోని పాపానాయుడుపేట భ్రమరాంబికా సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో కుంభాభిషేక పూజల్లో భాగంగా స్వామిఅమ్మవార్ల ఊరేగింపు వేడుకగా నిర్వహించారు. ఈ వేర్వేరు కార్యక్రమాల్లో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ గున్నేరి కిషోర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ నరసింహ యాదవ్, ఈఓ రామచంద్రారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకుడు దినేష్ యాదవ్, తిరుపతి సుజుకీ షోరూం యజమాని రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

వరదయ్యపాళెం: మండలంలో సంతవేలూరులోని శ్రీ కామాక్షిదేవి సమేత వాలీశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత గణపతిపూజ, పుణ్యావచనం, గణపతిహోమం, లఘు పూర్ణాహుతి పూజలు జరిగాయి. సాయంత్రం 6గంటల నుంచి అంకురార్పణ, ధ్వజారోహణం, నవకలశస్థాపన, రుద్రహోమం, హారతితో పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మాయాని శేఖర్‌రెడ్డి, చెంచులక్ష్మి దంపతులు పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు దుర్గ నాగేంద్రబాబు స్వామి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

రేణిగుంట: గాజులమండ్యంలోని కామాక్షి సమేత మూలస్థానేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం శివ రాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులకు అభిషేక పూజలు చేశారు. సాయంత్రం కలశ స్థాపన, రుద్రహో మ పూజలను చేశారు. శనివారం మహా శివరాత్రి పురస్కరించుకుని భక్తులకు ప్రత్యేక క్యూలను ఏర్పాటు చేశారు. స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం నిర్వహిస్తారు.


సంతాన కాలభైరవ క్షేత్రం రామగిరి

- శివరాత్రికి ముస్తాబైన వాలీశ్వరాలయం

పిచ్చాటూరు: రామగిరి శివాలయం సంతాన కాలభైరవ క్షేత్రంగా భాసిల్లుతోంది. శనివారం శివరాత్రి మహోత్సవాలకు సుందరంగా తీర్చిదిద్దారు. పుష్కరిణిలోని పాత నీటిని తొలగించి కొత్త నీటిని మార్చారు. శనివారం మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నదానం, రాత్రి భక్తుల కాలక్షేపానికి భక్త మార్కండేయ నాటక ప్రదర్శ ఉంటుందని ఆలయ అర్చకులు శంకర్ రాజ్ గురుక్కళ్ తెలిపారు. శివరాత్రి ఏర్పాట్లను ఆలయ చైర్మన్ సురేష్, ఈఓ లత పర్యవేక్షించారు.

ఆలయ విశిష్టత

రామగిరి శ్రీ వాలీశ్వర స్వామి ఆలయం ఆవరణలోని కోనేరులో నంది నోటి నుంచి ఏడాది పొడవునా జల ధార రావడం ఇక్కడి ప్రత్యేకత. భక్తులు దీనిని నంది తీర్థంగా సేవిస్తుంటారు. అని ఆలయాల్లో శివలింగం ఎదుట నందీశ్వరుడు కొలువుదీరి ఉండటం పరిపాటి.



రామగిరిలో ముస్తాబవుతున్న వాలీశ్వరాలయం

కానీ ఇక్కడ మాత్రం ఆంజనేయ స్వామి శివలింగం ఎదుట ఉండటం విశేషం! అందుకే ఇక్కడ ప్రదోష పూజలకు బదులుగా ప్రతి 15 రోజులకు అష్టమి పూజలు ఘనంగా నిర్వహిస్తారు. గర్భగుడి చుట్టూ గణపతి, షణ్ముఖస్వామి, దాంపత్య దక్షిణామూర్తి, దుర్గాదేవి, మునీశ్వరులు కొలువుదీరి ఉన్నారు. రామగిరి కొండపైన శ్రీ వళ్లీ దేవసేన సమేత శ్రీ ముత్తుకుమార స్వామి కొలువుదీరి ఉన్నారు.

సురుటుపల్లె పిలుస్తోంది.. రా

- శయన రూపంలో దర్శనమిచ్చే ఏకైక శివాలయం
- ప్రదోష క్షేత్రంగా ప్రసిద్ధి
- నేడు శని మహాప్రదోషం, మహాశివరాత్రి

పిచ్చాటూరు: తిరుపతి జిల్లా నాగలాపురం మండలం సురుటపల్లెలోని శ్రీ మంగళాదేవి సమేత పల్లికొండేశ్వర ఆలయం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సిద్ధమైంది. ఆంధ్ర, తమిళనాడు సరిహద్దులో అరుణానది ఒడ్డున ఈ ఆలయం ఉంది. దేవరి సర్వమంగళాదేవి ఒడిపై శయనిస్తున్న సర్వేశ్వరుని దివ్యమంగళ రూపం భక్తులను దివ్యానుభూతికి గురిచేస్తుంది. ఆ సేతు హిమాచలంలోనే ఏకైక శివ శయన క్షేత్రంగా పల్లికొండేశ్వర ఆలయమని జగద్గురు ఆదిశంకరాచార్యులు, కంచి కామకోటి పీఠాధిపతి జయేంద్ర చంద్రశేఖర సరస్వతి స్వామి అభివర్ణించారు. వాల్మీకి మహర్షి ఆశ్రమం ఏర్పాటు చేసుకుని కొంతకాలం ఇక్కడ తపస్సు చేశారు. శయన శివునితోపాటు వాల్మీకేశ్వరుడు, మరగదాంబిగ, శ్రీ రామునిచేత ప్రతిష్ఠింపబడిన రామలింగేశ్వరునికి ఇక్కడ ప్రత్యేక ఆలయాలు ఉన్నాయి. దాంపత్య దక్షిణామూర్తి ఉపాలయం ఉంది. ఈ క్షేత్రాన్ని 1344–1347 మధ్య కాలంలో విజయనగరాధీశుడైన హరిహరబుక్క రాయులు నిర్మించినట్లు చారిత్రక ఆధారం. 1833లో శ్రీ కాళహస్తి సంస్థానాధీశులైన రాజావారు జీర్ణోద్ధరణ చేసినట్లు శిలాశాసనాల్లో లిఖించి ఉన్నారు. ఆలయ విశిష్టతను గుర్తించిన కంచి కామకోటి పీఠాధిపతి శ్రీజయేంద్ర చంద్రశేఖర్ సరస్వతిస్వామి 1979లో మహా కుంభాభిషేకం నిర్వహించారు.



దేవరి సర్వమంగళాదేవి ఒడిపై శయనిస్తున్న సర్వేశ్వరుడు

స్థల పురాణం

అమృతం కోసం దేవతలు, రాక్షసులు పాలసముద్రాన్ని చిలికిన సమయంలో బయటపడిన కాలకూట విషాన్ని లోక రక్షణ కోసం ఈశ్వరుడు అమాంతం మింగేస్తాడు. ఆ హాలాహలం శివుని కడుపులోకి పోనివ్వకుండా పార్వతీదేవి కంఠాన్ని అణచివేస్తుంది. ఈ కాల కూట విషం మహా శక్తిమంతుడైన ఆ పరమేశ్వరుడిని సైతం మత్తెక్కిస్తుంది. ఇలా విష ప్రభావానికి లోనైన పరమశివుడు తన దేవరి సర్వమంగళాదేవి ఒడిలో శయనించిన దృశ్యాన్ని సురుటుపల్లె క్షేత్రంలో దర్శించవచ్చు. శివశయన క్షేత్రంగా స్కంధ పురాణంలో కూడా సురుటుపల్లె ప్రస్తావన ఉంది.

నందీశ్వరునికి ప్రదోష పూజలు

ఈ ఆలయం ప్రదోష క్షేత్రంగా వెలుగొందుతోంది. పక్షం రోజులకోసారి వచ్చే త్రయోదశి నాడు ఇక్కడ జరిగే నందీశ్వరుని ప్రదోష పూజలకు అశేష సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఈ ఏడాది శివరాత్రి, శనిత్రయోదశి ఒకేరోజు రావడం విశేషం!

శివపార్వతుల వైభవోత్సవం చూతము రారండి

వరదయ్యపాళెం: మండలంలోని పలు శివాలయాలు మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్నాయి. 18న శనివారం మహాశివరాత్రి నిర్వహణకు అన్ని హంగులతో ఏర్పాట్లు చేశారు. పాండూరు సమీపంలోని శ్రీ జ్యోతీశ్వరాలయం, ఉబ్బలమడుగులోని సిద్ధులయ్యకోన, ఆరుదూరులోని శ్రీకాళహస్తీశ్వర సమేత శ్రీ జ్ఞానప్రసూనాంబికా ఆలయం, వరదయ్యపాళెంలోని త్రయంబకేశ్వరాలయం, సంతవేలూరులోని శ్రీ కామాక్షిదేవి సమేత వాలీశ్వరస్వామి ఆలయం, వెంకటరెడ్డికండ్రిగలోని శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం, బత్తలవల్లంలోని సిద్ధేశ్వరాలయాల్లో మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు తెలిపారు.

విద్యుత్ కాంతులతో జ్యోతీశ్వరాలయం: ఎంతో చరిత్ర కలిగిన ఈ పురాతన ఆలయ మహాశివరాత్రి ఉత్సవాలకు వరదయ్యపాళెం, సత్యవేడు, తడ, సూళ్లూరుపేట ప్రాంతాల నుంచే కాక తమిళనాడు ప్రాంతమైన ఊత్తుకోట, మాదరపాకం ప్రాంతాల నుంచి సైతం పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకానున్నారు. శుక్రవారం ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శని, ఆదివారాల్లో నిర్వహించే కార్యక్రమాల గురించి ఆలయ అర్చకులు నిరంజనాచార్యులు తెలియజేశారు.

అరుదూరులో: అరుదూరులోని శ్రీకాళహస్తీశ్వర సమేత శ్రీ జ్ఞానప్రసూనాంబికా దేవి ఆలయంలో శనివారం ఉదయం 8 గంటలకు స్వామివారికి అభిషేకం, రాత్రి 11 గంటలకు రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు చెంచయ్య తెలిపారు

వరదయ్యపాళెంలో: వరదయ్యపాళెంలోని త్రయంబకేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు, ఐదు కాలాల అభిషేకాలు చేయనున్నట్లు ఆలయ అర్చకులు రాజేంద్రప్రసాద్ శర్మ తెలిపారు.

వెంకటరెడ్డికండ్రిగలో: వెంకటరెడ్డికండ్రిగ గ్రామ సమీపంలోని ఉమమహేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేస్తామని ఆలయ అర్చకులు నిరంజనాచార్యులు తెలిపారు. అలాగే సిద్ధులయ్యకోనలోనూ ప్రత్యేక అభిషేక పూజలు చేస్తారు.

సంతవేలూరులో: సంతవేలూరులోని కామాక్షిదేవి సమేత శ్రీ వాలీశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ఉత్సవాలు మొదలయ్యాయి. ఆదివారం పరిసమాప్తమవుతాయని ఆలయ ధర్మకర్త మాయాని శేఖర్‌రెడ్డి, చెంచులక్ష్మి దంపతులు తెలిపారు.

గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ



గుడి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం, ప్రజా ప్రతినిధులు

కేవీబీపురం: మండలంలోని కళత్తూరులో టీటీడీకి అనుబంధంగా రూ.10 లక్షలతో నిర్మిస్తున్న శ్రీరాముల ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఆయన తనయుడు కోనేటి సుమన్ శుక్రవారం శంకుస్థాపన, భూమి పూజ చేశారు. టీటీడీ అర్చకులు శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కళత్తూరు సచివాలయాన్ని ఎమ్మెల్యే తనిఖీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గవర్లకృష్ణయ్య, వైస్ ఎంపీపీ సరస్వతి, పార్టీ నేతలు నందకువ ార్, లాల్ బాబుయాదవ్, పట్టాభిరెడ్డి, దశరథరామిరెడ్డి, లోకనాథరెడ్డి, రమేష్, చెల్లముత్తు, మూర్తి సుబ్బయ్య, విజయ్, ఇబ్రాయిల్, అరుణ్ పాల్గొన్నారు.

పరామర్శ

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కాటూరులో రాష్ట్ర మాజీ బీసీ సంక్షేమ సంఘ కార్యదర్శి బట్టా రమేష్‌యాదవ్ తండ్రి రమణయ్య మృతి చెందడంతో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వారి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్‌కుమార్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వరదయ్యపాళెంలో..

వరదయ్యపాళెం: రెండు రోజుల క్రితం మృతి చెందిన మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు రావూరి సరస్వతమ్మ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శుక్రవారం పరామర్శించారు. మృతురాలి కుమారుడు, వైఎస్సార్‌సీపీకి చెందిన కరుణాకర్ నాయుడుతో మాట్లాడారు. అలాగే అనారోగ్యానికి గురైన సీఎల్ఎన్ పల్లి సర్పంచ్ దుడ్డు వేణు, పార్టీ నాయకులు రమణయ్య, చంద్రను పరామర్శించారు. పలువురు నాయకులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

టీడీపీలో లోకేష్ ఒక బఫూన్

- నారా లోకేష్ అనుచిత వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు

కేవీబీపురం: తెలుగుదేశం పార్టీలో నారా లోకేష్ ఒక బఫూన్ పాత్ర పోషిస్తున్నాడని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ గవర్లకృష్ణయ్య అపహాస్యం చేశారు. గురువారం కేవీబీపురం మండలంలో యువగళం పాదయాత్రలో వైఎస్సార్‌సీపీ మంత్రులు, ఎమ్మెల్యేలపై లోకేష్ అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని ఆయన ఖండించారు. శుక్రవారం ఎంపీపీ కార్యాలయం వద్ద ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్ర రాజకీయాల్లో మంత్రి పెద్దిరెడ్డిరామ చంద్రారెడ్డి, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం నిబద్ధత కలిగిన వారని, వారిపై లోకేష్ నోరు పారేసుకుంటే తీవ్ర పరిణామాలు చవిచూడక తప్పదని హెచ్చరించారు. నారా లోకేష్‌పై కేవీబీపురం పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరుతూ పార్టీ శ్రేణులు ఫిర్యాదు చేశాయి. కార్యక్రమంలో ఎంపీపీ మునిలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు మునెమ్మ, వైస్ ఎంపీపీలతో పాటు ముఖ్యనేతలు నందకుమార్, లాల్‌బాబుయాదవ్, సుబ్బన్న, శాస్త్రిరాజు, పట్టాభిరెడ్డి ,దశరథరామిరెడ్డి, బొర్రా మాధవి, గిరి, దయాకర్ నాయుడు, రమేష్, రామ్మోహన్ వర్మ, బాలా తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణయ్య తదితరులు

నారా లోకేష్ నోరు అదుపులో పెట్టుకో

రేణిగుంట: యువగళం పేరుతో నారా లోకేష్ శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఆయన కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డిపై చౌకబారు ఆరోపణలు చేశారని, నోరు అదుపులో పెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కొంటారని వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి జువ్వల దయాకర్‌రెడ్డి హెచ్చరించారు. శ్రీకాళహస్తిని 30ఏళ్లు పాలించిన బొజ్జల కుటుంబం ఏనాడూ అభివృద్ధిని పట్టించుకోకుండా హైదరాబాద్‌లో తిష్టవేసి, వ్యాపారాలు చేస్తూ, కోట్లాది ఆస్తులు కూడబెట్టారని అన్నారు. బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి నిత్యం ప్రజల్లోనే ఉంటూ పలు సేవా కార్యక్రమాలను చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుంటే నారా లోకేష్ ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి ఎమ్మెల్యేను 'బడా చోర్' అంటూ అభ్యంతర రకరంగా మాట్లాడటం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు.

పట్టువస్త్రాల సమర్పణ



పట్టువస్త్రాలు సమర్పిస్తున్న చెన్నై భక్తుడు ధరం కుమార్

పిచ్చాటూరు: నాగలాపురం మండలంలోని శ్రీపల్లికొండేశ్వర స్వామికి చెన్నైకి చెందిన ధరం కుమార్ రూ.40 వేల విలువ చేసే పట్టు వస్త్రాలను శుక్రవారం సాయంత్రం సమర్పించారు. వీటిని ఆలయ చైర్మన్ ఏపీఎం బాలాజీ రెడ్డికి అందజేశారు.


బాల్య వివాహాలను నిరోధిద్దాం



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సీఐ తదితరులు

శ్రీకాళహస్తి రూరల్: బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, అంతేకాకుండా బాలల పురోభివృద్ధికి అవరోధమని శ్రీకాళహస్తి రూరల్ సీఐ అజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని తొండమాన్ పురం జెడ్పీ హైస్కూలులో శుక్రవారం స్థానిక సర్పంచ్ బత్రి హేమభూషణ్‌రెడ్డి అధ్యక్షతన ప్రజా ప్రగతి ట్రస్ట్, మై చాయిస్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ, శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం సందర్భంగా బాల్యవివాహాలు చేయడానికి అవకాశం ఉన్న నేపథ్యంలో మండల వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. బాల్య వివాహాల నిరోధానికి ప్రతి ఒక్కరూ మారుమూల గ్రామాల్లో చైతన్యం తేవాలన్నారు. మేనరికపు బంధాలతో, సంప్రదాయల పేరుతో బాల్య వివాహాలు బాల్యాన్ని బలిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి పూర్తిగా చెక్ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలనకు సంబంధించి అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజా ప్రగతి ట్రస్ట్ డివిజన్ కో–ఆర్డినేటర్ చంద్రశేఖర్, దేవేంద్రకుమార్, బత్తెమ్మ, మునిభారతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవం



మాట్లాడుతున్న గల్లా రామచంద్రనాయుడు

రేణిగుంట: మండలంలోని కరకంబాడి అమరరాజ విద్యాలయం 27వ వార్షికోత్సవం శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. అమరరాజ సంస్థల వ్యవస్థాపకులు గల్లా రామచంద్రనాయుడు మాట్లాడుతూ, తమ ఉద్యోగుల పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించడంతోపాటు అన్ని సదుపాయాలను కల్పించామన్నారు. పిల్లలు ఉన్నత విలువలు కలిగి, కష్టపడి చదివి, ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. అనంతరం పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి, ఎస్వీయూ విశ్రాంత డీన్ కిరణ్‌క్రాంత్ చౌదరి, అమర హాస్పిటల్ ఎండీ డాక్టర్ గౌరినేని రమాదేవి, రాజన్న ట్రస్ట్ హెడ్ సతీష్, ప్రధానోపాధ్యాయురాలు గ్లోరీ దేవి ప్రియత తదితరులు పాల్గొన్నారు.

పల్లికొండేశ్వరుని సేవలో జస్టిస్ రామస్వామి



జస్టిస్ రామస్వామి దంపతులకు ఆలయ మర్యాదలు చేస్తున్న చైర్మన్ బాలాజీ రెడ్డి

పిచ్చాటూరు: నాగలాపురం మండలం సురుటుపల్లెలోని శ్రీ పల్లికొండేశ్వరుని ఢిల్లీ లోక్ అదాలత్ అసోసియేట్ మెంబర్ జస్టిస్ రామస్వామి, ఆయన సతీమణి రాజ్యసభ మాజీ ఎంపీ శశికళ పుష్ప దర్శించుకున్నారు. శుక్రవారం సాయంత్రం ఆలయానికి వచ్చిన రామస్వామి దంపతులకు ఆలయ చైర్మన్ ఏపీఎం బాలాజీ రెడ్డి, అర్చకులు స్వాగతం కలికి స్వామి, అమ్మవార్ల దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ మర్యాదలు చేసి అర్చకులు ఆశీర్వచనాలు పలికారు.

బ్రహ్మోత్సవాలకు రూ.లక్ష విరాళం



విరాళం అందజేస్తున్న బరోడా బ్యాంక్ అధికారులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బరోడా బ్యాంకు అధికారులు శుక్రవారం రూ.లక్ష విరాళాన్ని పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులుకు అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ యాసిన్, ఆలయ ఈఓ సాగర్‌బాబు, ఆలయ అధికారులు పాల్గొన్నారు. అలాగే కోకకోలా సంస్థ ప్రతినిధులు 10వేల వాటర్ కేసులను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రామచంద్రమోమన్, వాసు, శ్యాంబాబు, జయరాంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్‌నోటీసు

మా కక్షిదారులు 1) బిడ్డ సుబ్రమణ్యం, తండ్రి బిడ్డ పాలముని,డోర్ నెం. 4-35/1, రెడ్డిగుంట, తిరుపతి టౌన్ & మండలం, తిరుపతి జిల్లా మరియు 2) కె.తులసీరామ్, తండ్రి కె. చంగ్రాయులు, డోర్ నెం. 15-127, రెడ్డివీధి, పాతపేట చంద్రగిరి గ్రామం & మండలం, తిరుపతి జిల్లా గార్ల సూచనల మేరకు యావన్మందికి తెలియజేయడం ఏమనగా, పై మా కక్షిదారులు, 1. గాలి మాధవ నాయుడు, తండ్రి లేట్ వెంకట్రామానాయుడు, వాంపల్లి గ్రామం & పోస్ట్, శ్రీకాళహస్తి మండలం, 2. పండ్ల రవిరాజు, తండ్రి పండ్ల లోకనాథం, నెం.2డి, రమణీయం టవర్స్, గ్రీన్‌వేస్ రోడ్, ఆర్.ఏ.పురం, చెన్నై మరియు 3. గాలి మధుసూధన్ రావు, తండ్రి లేట్ గాలి వెంకట్రామానాయుడు అను వార్లనుండి 26-02-2018వ సంగ క్రింద కనబరచిన షెడ్యూలు ఆస్తిపై విక్రయ అగ్రిమెంటు పొందియున్నారు. తిరుపతి తిరుపతి 10వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టునందు దావా O.S. No. 51/2022 దాఖలుచేసి సదరు దావా ఆస్తిని ఎవ్వరికీ పరాధీనం చేయరాదని I.A.No. 130/22 అని ఇంజక్షన్ పిటీషన్ దాఖలు పరచి పెండింగ్‌లో వున్నది. ఇప్పుడు సదరు గాలి మాధవనాయుడు వగైరాలు పై విషయమును దాచిపెట్టి, ఆస్తిని విభజించి ఎవ్వరికి వారు అమ్ముటకు అగ్రిమెంట్లు సృష్టించుటకు ప్రయత్నించుచున్నారు. ఆ విధంగా ఎవ్వరికైననూ సదరు ఆస్తిపై లావాదేవీలు జరిపిన ఎడల అవి చట్టరీత్యా చెల్లనేరవని అటువంటి వారిపై అనగా అమ్మినవారిపై మరియు కొనుగోలుచేసిన వారిపై మా కక్షిదారులు సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకుంటారని పత్రికాముఖంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు :- చిత్తూరు డి., శ్రీ బాలాజీ ఆర్.డి., తిరుపతి సబ్ డి., తిరుపతి, శ్రీకాళహస్తి సబ్‌డిస్ట్రిక్ట్, శ్రీకాళహస్తి మండలము, వాంపల్లి సర్వేగ్రూపులో చేరిన వాంపల్లి గ్రామ లెక్కదాఖలా సర్వే నెం. 23/1బిరు నంజ పూరా ఎ.7.80 సెంట్లు మార్పు 3.159 హెక్టార్లు, సర్వేనెం. 23/2రు నంజ పూరా ఎ.1.60సెంట్లు మార్పు 0.648 హెక్టార్లు, వెరశి ఎ.9.40 సెంట్లు గల భూమిలో విక్రయ ప్లాట్ నెంబర్లు 1 నుండి16 వరకు, 19, 21 నుండి 33వరకు, 37నుండి 53 వరకు 55 నుండి 66 వరకు, 68 నుండి 82 వరకు, 85 నుండి 88 వరకు, 91,92, 94 నుండి 99 వరకు, 103 నుండి 110 వరకు, 115 నుండి 126 వరకు, 128, 131 నుండి 152 వరకు గల ప్లాట్స్ మాత్రం. వీటికి గల హద్దులు **తూర్పు** : చక్రపాణి, నాంచారయ్య వగైరాల భూములు, **పడమర**: బలసా చక్రపాణి గారి భూమి, **ఉత్తరం** : పోలి గ్రామమునకు పోవు రోడ్డు, **దక్షిణం** : రామయ్య, ఈశ్వర్ నాయుడు, వెంకటసుబ్బా నాయుడు వార్ల భూమి ఈ మధ్య ఎ.9.40 సెంట్ల గల భూమి పూరా.

ఎ.ప్రతాప్,B.A.,B.L., కె. రాజేష్,B.A.,B.L.,
న్యాయవాదులు, తిరుపతి. సెల్:9440230481, 8142150505